
www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

మంగళవారం 21.01.2025

WANTED విలేకరులు కావలెను




'కలంజ్యోతి' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది. ప్రజలకు, ప్రభుత్వానికి, నాయకులకి మధ్య సమాచార వారధిగా, ప్రజా సమస్యల పరిష్కార దిశగా, పాఠకుల దిక్సూచిగా 'కలంజ్యోతి' పాఠకుల మన్ననలను పొందుతున్నది. మరింత నాణ్యమైన వార్త సమాచారాన్ని, వార్త ప్రపంచాన్ని విస్తరించడానికి ప్రజలకు అందించాలనే సంకల్పంతో నియోజకవర్గ, మండలాల వారీగా కంట్రీబ్యూటర్లు నియమించుకోవాలని భావిస్తున్నాము.

సెల్ : 9494 009 003



రేవంత్ ప్రభుత్వ పాలన పూర్తి అవినీతి మయంగా మారిందని బీజేఎల్పీ నేత ఏలేటి మ హేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ సంవిధాన గౌరవ్ దివస్‌పై సోమవారం వర్క్ షాప్ నిర్వహించి మాట్లాడారు. పసుపు బోర్డు దేశానికే గర్వకారణమని చెప్పారు. పసుపు బోర్డు సాధించిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ఏలేటి మ హేశ్వర్ రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 13 కుంభకోణా లు జరిగాయని.. వాటిని ఆధారాలతో సహా బయట పెట్టినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఏలేటి మ హేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎఫ్ఆర్బీఎం పరిధిని దాటి విపరీతంగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఇన్ని అప్పులు చేసినప్పటికీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా ఎందుకు పూర్తిగా అమలు చేయలేక పోతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ స్వార్థం కోసం పనిచేస్తే , బీజేపీ ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తుందని ఏలేటి మ హేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

– కలంజ్యోతి, నిజామాబాద్

## అవినీతికి కేరాఫ్

# రేవంత్ పాలన

### బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

- పసుపు బోర్డు దేశానికే గర్వకారణం
- ఈ ప్రభుత్వ హయంలో 13 కుంభకోణాలు జరిగాయి
- పరిధి దాటి అప్పులు చేస్తున్నారు
- కవిత మంచి డాక్టర్ కు చూపించుకోవాలి: ఎంపీ రఘునందన్
- పసుపు బోర్డు తమ వల్లనే వచ్చింది అనడం విడ్డూరం

2లో

## మళ్లీ వచ్చేసానురా

# బుల్లోడా!

- తెలంగాణలో కింగ్ ఫిషర్ బీర్ల సరఫరాపై కంపెనీ కీలక నిర్ణయం
- రాష్ట్రంలో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు యూబీ ప్రకటన
- ధరల పెంపు, బకాయిలపై ప్రభుత్వంతో చర్చలు
- తెలంగాణ బేవరేజెస్ కార్పోరేషన్ నుంచి సానుకూల ప్రకటన వచ్చిందన్న సంస్థ

కలంజ్యోతి బ్యూరో : తెలంగాణలో కింగ్ ఫిషర్ బీర్ల సరఫరాపై యునైటెడ్ బ్రూవరీస్ సంస్థ కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపింది. ఈ అంశంపై ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించింది. ధరల పెంపు, బకాయిల చెల్లింపులపై తెలంగాణ బేవరేజెస్ కార్పోరేషన్ లిమిటెడ్‌తో చర్చలు జరిగిన తర్వాత సంస్థ నుంచి ఈ ప్రకటన వచ్చింది. సమస్యలను పరిష్కరిస్తామని తెలంగాణ బీవరేజెస్ కార్పోరేషన్ లిమిటెడ్ హామీ ఇచ్చింది.ప్రభుత్వం నుంచి హామీ రావడంతో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు యునైటెడ్ బ్రూవరీస్ తెలిపింది. వినియోగదారులు, కార్మికుల వాటాదారుల ప్రయోజనాల దృష్ట్యా మధ్యంతర నిర్ణయం తీసుకున్నామన్నారు. సెబీ రెగ్యులేషన్స్‌కి అనుగుణంగా తెలంగాణ బీవరేజెస్ కార్పోరేషన్ లిమిటెడ్‌కి బీర్ల సరఫరాను తక్షణమే అమల్లోకి తీసుకు వస్తున్నట్లు సంస్థ ప్రకటించింది.






## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

### సౌకర్యవంతమైన ప్రయాణానికి కాల్ చేయండి

### హన్మకొండ డీఎం భూక్యా ధరంసింగ్

కలంజ్యోతి, హన్మకొండ :

ఆర్టీసీలో మరింత సౌకర్యవంతమైన ప్రయాణానికి, ప్రజల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకునేందుకు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హన్మకొండ ఆర్టీసీ డీఎం భూక్యా ధరంసింగ్ తెలిపారు. మంగళవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు 99592 26049 కు ఫోన్ చేసి తమ విలువైన సూచనలను, సలహాలను అందించాలని ధరంసింగ్ కోరారు. తమ డిపో పరిధిలోని జమ్మికుంట, వేలేరు, ఐనవోలు, పర్వతగిరి, సంగెం, ఖిలావరంగల్ , హనుమకొండ, హసన్ పర్తి, కమలాపూర్, వరంగల్ మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కలంజ్యోతి
మంగళవారం 21.01.2025



# కవిత మంచి డాక్టర్‌కు చూపించుకోవాలి

## - ఎంపీ రఘునందన్

**కలంజ్యోతి, సంగారెడ్డి :**

పసుపు బోర్డు తమ పోరాటం వల్లే వచ్చిందని కవిత అనడం విడ్డూరంగా ఉందని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు ఆమె ఆరోగ్యం బాగోలేదని వార్తలు వచ్చాయని.. చెల్లె కవిత ఇప్పటికి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతుంది... మంచి డాక్టర్‌కు చూపిస్తే ఆమె ఆరోగ్యం బాగుపడుతుందని ఎంపీ రఘునందన్ రావు సలహా ఇచ్చారు. మొదటగా ఆమె ఆస్పత్రిలో చూయించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడితే బాగుంటుందని అన్నారు. సంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్‌కు రైతులు గుర్తుకు రాలేదా అని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ చుట్టూ ఉన్న గ్రామాల్లో రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీకి అధికారం పోయాక రైతులపై కేటీఆర్‌కు ప్రేమ పెరిగిందా అని ప్రశ్నించారు. అధికారం పోయాక కేటీఆర్ రైతు ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అంబేద్కర్‌కు అవమానం జరిగిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఐదున్నర దశాబ్దాలు అధికారంలో ఉండి ఏనాడూ అంబేద్కర్‌ను గౌరవించలేదన్నారు. కేవలం అంబేద్కర్ జయంతి, వర్ధంతులు తప్ప కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదని ఎంపీ రఘునందన్ రావు ఆక్షేపించారు. 1950 లో నామినేటెడ్ ప్రధానిగా ఉన్నప్పుడే జవహర్ లాల్ నెహ్రూ రాజ్యాంగానికి తూట్లు పొడిచారని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. రెండోసారి ప్రధానిగా ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ తీసుకువచ్చి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆరోపించారు. గాంధీ, నెహ్రూ కుటుంబాల్లోని ఐదు తరాలు రాజ్యాంగాన్ని అవమానించారు, తుంగలో తొక్కారన్నారు. ఆనాడు ప్రధాని మన్మోహన్ సింగ్‌ని కాదని యూపీఏ చైర్ పర్సన్‌గా సోనియా గాంధీ నిర్ణయాలు తీసుకుని రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని చెప్పారు. ఇప్పుడు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని రక్షించండి అంటూ రోడ్లపై తిరుగుతున్నారని అన్నారు. అధికారంలో లేనప్పుడు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి పేదలు గుర్తుకు వస్తారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

# రూ.850 కోట్లతో అభివృద్ధి పనులు

## బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**కలంజ్యోతి, నిర్మల్ :**

నిర్మల్ నియోజకవర్గం లో రూ.850 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో ఉన్నాయని నిర్మల్ ఎంఎల్ఏ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన సోమవారం శ్రీకారం చుట్టారు. సారంగాపూర్ మండలంలో ఆర్ అండ్ బి రోడ్డు జామ్ నుండి బీరవెల్లికి వయా గోడిసెర కి.మీ రూ. 1.85 కోట్ల పీ ఎం జి ఎస్ వై నిధుల ద్వారా బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో ప్రస్తుతం రూ.850 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. తనను ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలు కోసం అహర్నిశలు శ్రమిస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి నియోజక వర్గానికి రావాల్సిన వాటా తెస్తామన్నారు. నియోజక వర్గంలో ప్రతీ మారుమూల గ్రామాలకు రోడ్డు, తాగునీరు కనీస సౌకర్యాల కల్పన కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సారంగాపూర్ మండలం మలక్ చించోలి గ్రామంలో రూ. 25 లక్షల కేంద్రప్రభుత్వ ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంఖు స్థాపన చేశారు.



# అపోహాలు వద్దు.. అర్హులందరికీ రేషన్ కార్డులు

## అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత



**కలంజ్యోతి, మల్యాల :** రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ కార్డులు జారీ చేస్తామని.. ఎవరు కూడా అపోహాలు పెట్టుకోవద్దని కలెక్టర్ (లోకల్ బాడీస్ ) బీ.ఎస్ లత స్పష్టం చేశారు. సోమవారం మల్యాలలో రేషన్ కార్డుల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు దరఖాస్తుదారులతో మాట్లాడారు. కొత్త కార్డులు, అడిషనల్ ఆడింగ్ కోసం చాలా మంది దరఖాస్తు చేసుకున్నట్టు మండల యువజన కాంగ్రెస్ శనిగారపు తిరుపతి అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం నుంచి నిర్వహించే గ్రామ సభలో లిస్ట్ లో పేరు రాని వాళ్ళు దరఖాస్తు చేసుకోవాలని, అలాగే ఇతర పథకాల కు సంబంధించి కూడా చేసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునీందర్, ఎంపీడీవో స్వాతి, కార్యదర్శి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు వీరబత్తిని ప్రసాద్, తదితరులున్నారు.

# బ్యాంకుల వద్ద భద్రత పెంచాలి

## ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**కలంజ్యోతి, నిర్మల్ :**

వినియోగదారుల సంక్షేమం దృష్ట్యా బ్యాంకర్లు తమ బ్యాంకు శాఖల వద్ద ఏటీఎంల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల బ్యాంకర్లకు సూచించారు. వివిధ బ్యాంకులకు చెందిన అధికారులతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన ఆయా బ్యాంకులు భద్రత చర్యలను పటిష్ట పరచుకోవాలని అన్నారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని వివిధ శాఖలకు బ్యాంకులను ఆకస్మాత్తుగా సందర్శించాలన్నారు. బ్యాంకు పరిసరాలను, బ్యాంకు లాకర్లను వాటి పనితీరును ఆయా బ్యాంకుల మేనేజర్లు సిబ్బందిలతో కలిసి పరిశీలించాలని ఆదేశించారు. బ్యాంకుల భద్రత చర్యలపై మేనేజర్, అకౌంటెంట్ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. ప్రతిరోజు బ్యాంకు మూసివేసేముందు లాకర్లు, వాటి అలారమ్ సిస్టమ్ పనితీరును చూడాలన్నారు. బ్యాంకు నగదు లావాదేవీలు ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల పర్యవేక్షణలో సరి చూసుకోవాలన్నారు. బ్యాంక్ లో ఎక్కువ మొత్తం లో నగదు డ్రా చేసి తీసుకువెళ్లే వారికి బ్యాంక్ అధికారులు భద్రత పరమైన సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు ఉపేందర్ రెడ్డి, రాజేష్ మీనా, జిల్లాలోని ఇన్స్పెక్టర్ లు , అర్.ఐ లు, ఎస్ఐ లు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పూజస్టోర్ ప్రారంభం

**కలంజ్యోతి, నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన దుండి అశోక్ కేసముద్రం రోడ్డుకి ఏర్పాటు చేసుకున్న పూజ స్టోర్ ని ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, చల్ల శ్రీపాల్ రెడ్డి, ఎన్ఎస్ యూఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్ ,పట్టణ అధ్యక్షులు ముద్ర బోయిన శ్రీకాంత్ పాల్గొన్నారు.



కలంజ్యోతి 3
మంగళవారం 21.01.2025 Local News



## కుమారుడి జ్ఞాపకార్థం పాఠశాల వేదిక నిర్మాణం

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తమ కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రులు రూ.లక్ష 15 వేల విలువైన కళావేదికను నిర్మించారు. ఇంజినీరింగ్ చదువు తూ సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కసర బోయిన నాగరాజు జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు కసర బోయన జిల్లా పరిషత్ కట్ట య్య రమాదేవి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కళావేదిక నిర్మాణానికి కలం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు భాష మియా, పరికి మధుకర్ ఇతర సభ్యుల విజ్ఞప్తి మేరకు వేదిక నిర్మించారు. కార్యక్రమంలో హెచ్ఎం తేజావత్ జయ, ఉప్పరపల్లి గ్రామ కార్యదర్శి కృష్ణంరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చింతకింది సుజాత, పీఎస్ హెచ్ఎం సుధాకర్ రెడ్డి, కలం ఫౌండేషన్ ఉపాధ్యక్షులు పోగుల అశోక్, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు పులి దేవేందర్, కసర బోయిన నాగరాజు కుటుంబ సభ్యులు అఖిల, లచ్చమ్మ, రమ, యువజన సంఘాల సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ప్రశ్నిస్తే.. దాడులకు దిగుతారా?

### కాంగ్రెస్ నాయకుల తీరును ఖండించిన బీఆర్ఎస్



**కలంజ్యోతి, మల్యాల :** అభివృద్ధిని ప్రశ్నిస్తే.. వ్యక్తిగత దాడులకు దిగుతారా... అంటూ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇంటిపై ఇటీవల కాంగ్రెస్ నాయకుల దాడిని మండల బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో సోమవారం వారు విలేఖర్లతో మాట్లాడారు. సుంకె రవిశంకర్ ఇంటిపై దాడికి దిగిన వారిని వెంటనే అరెస్టు చేయకుండా పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీ 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని విమర్శలు చేసిన ఇలాంటి దాడులకు పాల్పడలేదని అన్నారు. రాజకీయంలో విమర్శలు ప్రతి విమర్శలు సహజమని, వాటిని మాటలతో, అభివృద్ధితో ఎదుర్కోవాలి తప్పా వ్యక్తిగత దాడులతో కాదని స్పష్టం చేశారు. ప్రజల తరపున తాము తప్పకుండా ప్రశ్నిస్తామని, ఎవరి బెదిరింపులకు భయపడమని అన్నారు. 13 ఏళ్ల కాంగ్రెస్ పాలన ప్రజలకు అర్థమైందని, రాబోయే లోకల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం ఉంటుందన్నారు. వీలైతే ఇప్పటికైనా అభివృద్ధి పైన దృష్టి పెట్టాలని, ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షుడు బోయిన్పల్లి మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, నాయకులు త్రినాథ్, రాజమల్లు, ఆజార్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక



కలంజ్యోతి, కొడిమ్యాల : మండలం శ్రీరాములపల్లి గ్రామంలో అంబేడ్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొమకొండ ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా బండపెల్లి తిరుపతి,ప్రధానకార్యదర్శిగా దొమకొండ జలందర్, గౌరవ అధ్యక్షుడిగా బండపెల్లి అంజన్ కుమార్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ సభకు పట్నం మహేందర్ రెడ్డి, కొలనుకు ఆహ్వానం



**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** భారత రాజ్యాంగాన్ని ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రత్యేక పాఠ్యాంశాలుగా చేర్చి బాల బాలికలకు భారత రాజ్యాంగం యొక్క విలువలు విశిష్టత తెలిసేలా రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని జరుగుతున్నది. కావున 250 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మంచింటి అంజన్న ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ పరిరక్షణ సభకు ముఖ్య అతిథులుగా పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డికు ఆహ్వాన పత్రం ఇచ్చి మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం పట్నం మహేందర్ రెడ్డి హన్మంతన్న స్పందించి కచ్చితంగా సభకు వస్తామని తెలిపారు . కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డా. అవిజె జేమ్స్,భూదాల అమర్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, శ్రావణ్ కుమార్, బూదాల ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులను తనిఖీ చేసిన ఎస్ఐ




**కలంజ్యోతి, మల్యాల : మల్యాల మండలంలోని క్రాస్ రోడ్డు వద్ద గల ఎన్.ఎస్వి (ఆల్ఫోర్స్) ప్రైవేట్ పాఠశాలను సోమవారం స్థానిక ఎస్ఐ నరేష్ కుమార్ సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన బస్సులను తనిఖీ చేశారు. వాటికి సంబంధించిన పేపర్లు పరిశీలించారు. అనంతరం డ్రైవర్లకు జాగ్రత్తలు సూచనలు ఇచ్చారు. మండలంలోని అన్ని స్కూల్స్ బస్సులను తనిఖీ చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.**




## 7న వేల గొంతుకలు, లక్ష డప్పుల మహా ప్రదర్శన

### ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్ వై అశోక్

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే వేల గొంతులు, లక్ష డప్పులు మహా ప్రదర్శనకు ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆదివారం నిజాంపేట్ లోని హనుమాన్ టెంపుల్ నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్దకు 50 డప్పులతో ర్యాలీ తీశారు. నిజాంపేట్ పలు బస్తీల మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులతో నిజాంపేట్ దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మేకల నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్ వై అశోక్, ఎంజేఎఫ్ రాష్ట్ర సీనియర్ జర్నలిస్టు ముక్కెర్ల లాలయ్య మాదిగ, మహాజన వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి, మేకల నగేష్ మాదిగ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ అమలు దగ్గరలోనే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అధికారికంగా దీనిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్ట్ ముక్కెర్ల లాలయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు సైతం వర్గీకరణ అమలు చేయాలని తీర్పునించ్చిదని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని వెంటనే అధికారికంగా అమలు చేయాలన్నారు. మేకల నగేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7 న జరిగే వేల గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమానికి వేలాదిగా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు మెడ సంజీవ, జలగం చంద్రయ్య, బుర్కి రాములు, మేకల బాలకృష్ణ, ప్రేమ్ కుమార్, మేకల క్రాంతి, రామకృష్ణ, బాలప్రీరు, మహిళలు అధిక సంఖ్య పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి పరామర్శ

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** వరంగల్ జిల్లా చెన్నారావుపేట గ్రామం నంబర్ వన్ కాలనీకి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది సాధు శ్రీను తల్లి సమ్మమ్మ సోమవారం మృతిచెందింది. ఆమె మృదేశానికి బీఆర్ ఎస్ పార్టీ యువనాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ సభ్యులు ఉన్నారు.



## కవి వెంకట్ కు సన్మానం

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ కు చెందిన పద్యకవి, సంస్కృతభాషా ప్రచార సమితి ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు బి. వెంకట్ ను హైదరాబాద్ శ్రీవాగ్దేవి కళాపీఠం సన్మానించింది. హైదరాబాద్ కూకట్ పల్లిలో కళా సంగమం, సంగీత సాహిత్య, సాంస్కృతి కోత్సవంలో లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకులు డా జయప్రకాశ్ నారాయణ, శ్రీ వాగ్దేవి కళాపీఠం వ్యవస్థాపకులు వెంపరాల వేంకట లక్ష్మీ శ్రీనివాసమూర్తి, పద్యం పాఠశాల వ్యవస్థాపకులు ఘట్టి కృష్ణమూర్తి, అష్టావధాని మలుగు అంజయ్య, ప్రముఖ పద్య కవులు తపస్వ, చింతారామకృష్ణారావు, ఆచార్య, తదితరుల చేతులమీదుగా పురస్కారాన్ని పొందారు.



## మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే దొంతి

హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలపై మంత్రి తుమ్మల దృష్టికి దొంతి మాధవరెడ్డి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

– కలంజ్యోతి, నర్సంపేట

# ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

### నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**కలంజ్యోతి, నర్సంపేట :** అమలుకు సాధ్యంకాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను, రైతులను మోసం చేసిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పెద్ది మాట్లాడారు. ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రజలను గోరంగా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ విషయంలో గ్రామసభల్లో ప్రజలు ప్రభుత్వాన్ని ఎండగట్టాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఆత్మీయ భరోసా పథకాన్ని అర్హులైన రైతు కూలీలందరికీ అమలు అయ్యేలా చూడాలన్నారు. గుంట భూమీ ఉన్న రైతులను రైతు కూలీలుగా గుర్తించకపోవడంపై నిలదీయాలన్నారు. కోతలు లేకుండా రైతు కూలీలందరికీ రూ.12 వేల ఇవ్వాలని అర్హులైన రైతుల పక్షాన నిలువలని సూచించారు. అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరయ్యేలా చూడాలన్నారు. కుల గణన కు సంబంధం లేకుండా అర్హులైన వారికి రేషన్ కార్డు లు ఇవ్వాలన్నారు. 100 రోజుల్లో 6 గ్యారంటీలు 420 హామీలు అనేమాట మోసమైందని విమర్శించారు. అసలు ప్రజా పాలన దరఖాస్తు ఎందుకు పెట్టమన్నారో అధికారులను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తూటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, క్లస్టర్, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



## ప్రజావాణి క్యాలెండర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన పీసీసీ సభ్యులు పెండం రామానంద్


**కలంజ్యోతి, నర్సంపేట :** నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజావాణి పేపర్ క్యాలెండర్ ఆవిష్కరించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామనంద్ గారు ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ ములుకల వినోద సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, 5వ వార్డ్ అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, ఐదవ వార్డ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, ఐదవ వార్డ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపు మహేందర్ రెడ్డి మైదం రాకేష్, వనపర్తి శోభన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎల్టా ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పోటీలు

**కలం జ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆంగ్ల భాషోపాధ్యాయుల సంఘం(ఎల్టా) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆంగ్ల పోటీలు ఈ నెల 21 న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక రెనోసాన్స్ అకాడమీ ఆవరణలో జరగనున్న ఈ పోటీలకు మండలస్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు, గైడ్ టీచర్లు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని పేర్కొన్నారు.

## ఆర్టీఐ రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యుడిగా సుభాష్

**కలంజ్యోతి, నిర్మల్ :** సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ (భారత్ ) తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా శ్రీపెల్లి సుభాష్ ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర ఆక్టివిటీ అధ్యక్షుడు సయ్యద్ హైదర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాలోనూ విస్తృతమైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. నిర్మల్ తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామస్థాయిలో ఆర్టీఐ కార్యకర్తలను తయారు చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి, మండల, డివిజన్, జిల్లా కమిటీలను పటిష్ఠ పరచడం జరుగుతుందన్నారు. కమిటీల నియామకం అనంతరం విద్యాసంస్థలలో సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



Cinema
# కలంజ్యోతి
మంగళవారం 21.01.2025

# అతనే నా ఫస్ట్ క్రష్

యంగ్ హీరోయిన్ మీనాక్షి చౌదరి తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు అందుకుంటుంది. విక్టరీ వెంకటేష్, మీనాక్షి కలిసి నటించిన లేటెస్ట్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. అంతేకాకుండా భారీ కలెక్షన్లు రాబడుతోంది. ఈ క్రమంలో.. మూవీ టీమ్ అంతా పలు ఇంటర్వ్యూలో పాల్గొంటూ సందడి చేస్తున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మీనాక్షి తన ఫస్ట్ క్రష్ గురించి వెల్లడించింది. "నాకు స్కూల్ టైమ్‌లో ఓ టీచర్ అంటే క్రష్ ఉండేది. నా ఒక్క దానికే కాకుండా మా క్లాస్‌లో ఉన్న అమ్మాయిలందరికీ ఆయనపై అదే ఫీలింగ్ ఉండేది. అతనే నా ఫస్ట్ క్రష్ ఆ తర్వాత ఎవరిపై ఆ ఫీలింగ్ కలగలేదు. అయితే 'సంక్రాంతికి వస్తున్నాం'లో నేచురల్‌గా యాక్ట్ చేశాను. జీవితంలో అందరికీ ఏదో ఒక సమయంలో లవ్ స్టోరీ ఉంటుంది. ఇదే కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. హిట్ కావడం చాలా సంతోషంగా ఉంది" అని తెలిపింది. ప్రస్తుతం మీనాక్షి కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు.

